విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

ఏపీపీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో నేడు జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-4 పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి కొమ్మెర్ల కృష్ణవేణి తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ డీఆర్వో ఛాంబర్‌లో ఏపీపీఎస్సీ గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి కొమ్మెర్ల కృష్ణవేణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-4 సర్వీసెస్ కు సంబంధించిన పోస్టుల భర్తీకి కంప్యూటర్ బేస్డ్ ఆన్ లైన్ పరీక్షలను మంగళవారం జిల్లాలోని మూడు కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టులలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఒక్కొక్క షిఫ్ట్ కు 385 మంది చొప్పున అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, మహిళా అభ్య ర్థుల తనిఖీలకు మహిళా పోలీసుల ఏర్పాటుకు పోలీసు అధికారులకు సూచిం చారు. పరీక్షలకు నిర్దేశించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరీక్షలు విజయవంతానికి కృషి చేయాలని డిఆర్ఓ కోరారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ జి.వసంత కుమార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పి.రమేష్, లైజాన్‌ఆఫీసర్లు పి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: స్పందనలో అందిన ప్రతీ దరఖాస్తును నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, అర్జీ దారులకు సంతృప్తి కరమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం భీమవరంలోని కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు దర ఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు స్పందన పై పది నిమిషాలు సమయం కేటాయించినట్లయితే ఎప్పుడు సమస్యలు అప్పుడే పరిష్కారం సూచించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 152 దరఖాస్తులు వచ్చాయని వీటన్నిటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పి .ప్రశాంతి అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు జెవి. మురళి, ఆర్‌డిఓ కె. కృష్ణవేణి, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు డి. అఖిల, డి పి ఓ యం నాగలత, డిఎల్‌డిఓ కె.సి.హెచ్. అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో 258 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సంతృప్తికరంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి ఆడిట్ కమిటీ ప్రతి సోమవారం పరిష్కరించిన స్పందన అర్జీలను ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి స్పందన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ,జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఏవిఎస్ఎస్ మూర్తి , జడ్పీ సీఈఓ రవి కుమార్, డిఆర్డిఏ పిడి విజయరాజు, పోలవరం ఎస్ డి సి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: విదేశాలలో ఉద్యోగాల పేరుతో మోసాలు చేసే నకిలీ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ అన్నారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పి స్పందన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం వద్ద నుండి గుర్తింపు పొందిన ఏజెంట్లను సంప్రదించాలన్నారు.

13 మంది విద్యార్థుల గైర్హాజరు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: మండలంలో పదవ తరగతి రెండు పరీక్ష కేంద్రాలలో 13 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కే శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పది పాఠశాలలకు, టీ నర్సాపురం మండలం మర్రిగూడెం పాఠశాల విద్యార్థులు మొత్తం 420 మంది ఉండగా సోమవారం 407 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జంబ్లింగ్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీలుగుమిల్లి, బర్రింకలపాడు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

యువ చారిటబుల్ ట్రస్ట్ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - పోడూరు: పోడూరు గ్రామంలో యువ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. విజయవాడకు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. వైవి రావు, తమ హాస్పిటల్ బృందంచే రోగులకు గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 180 వైద్య పరీక్షలు చేయించుకున్నారు. యువ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గేదల లక్ష్మణరావు, యువ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ బొక్కా సత్యనారాయణ, దొమ్మేటి పురుషోత్తం, యువ చారిటబుల్ సభ్యులు దొంగ శ్రీనివాస్, చిటూరి రమేష్, కడలి మహేంద్ర, బొక్క రామకృష్ణ, పితాని ఈశ్వర్, తోలేటి వేణు, బోరాబత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు పశువులకు బీమా చేయించాలి

విశాలాంధ్ర-ఏలూరు: రైతులు తమ పాడిఆవులకు , పాడి గేదెలకు బీమా చేయిస్తే ప్రభుత్వ పశు బీమాకు దగ్గర లోని పశు వైద్యశాలలో సంప్రదించవలసినదిగా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.నెహ్రూ బాబు ఒక ప్రకటనలో కోరారు.ప్రైవేటు డెయిరీలకు పాలు పోసే పాడి రైతులు, ఆ ప్రైవేట్ డెయిరీల ప్రతినిధుల ద్వారా తమ పాడి గేదెలకు భీమా చేయించి తద్వారా భీమా ప్రీమియంను చెల్లిస్తున్నారని, ఒక్కోసారి భీమా కాల పరిమితి ముగిసే సమయానికి తిరిగి భీమా రెన్యూవల్ చేయించకపోవడంచేత , సదరు పాడి గేద మృతిచెందితే ఆ భీమా వర్తించడం లేదని, దానివల్ల పాడి రైతు నష్టపోతున్నారని తెలిపారు.

గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలి

సీపీఐ, వ్యవసాయ కార్మికసంఘం డిమాండ్

విశాలాంధ్ర-తణుకు: గృహ నిర్మాణ సామాగ్రి ధరలకనుగుణంగా జగనన్న గృహ నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించాలని,శిధిలావస్థకు చేరుకుంటున్న టిడ్కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా తణుకులో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయ అధికారి పార్వతికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 35 లక్షల మందికి ఇళ్ళు ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గృహ నిర్మాణానికి కేవలం రూ.1 లక్ష80 వేలు మాత్రమే కేటాయిస్తున్నందున 70 శాతానికి పైగా లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోలేని దుస్థితిలో వున్నారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని భీమారావు కోరారు. 90 శాతం నిర్మాణ పనులు పూర్తయిన టిడ్కో గృహాల మిగిలిన10 శాతం నిర్మాణ పనులు పూర్తిచేసి విద్యుత్,నీళ్ళు, రోడ్లు, డ్రైనేజీలు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏరియా కన్వీనర్ టి.అప్పలస్వామి,నామాన వెంకటేశ్వరరావు,గుబ్బల వెంకటేశ్వరరావు, నూనె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో :జగనన్న గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని, టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉండి మండలంలోని చిలుకూరు, మహదేవపట్నం గ్రామాల్లో సచివాలయ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1లక్ష80వేలు పునాదులకే సరిపోవడం లేదన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సనపల శ్రీనివాస్, ఉండి మండల కార్యదర్శి తమరాని శ్రీనివాస్, సీపీఐ నాయకులు కోన గొల్లయ్య, పి.ఎస్ గణపతిరావు, కె.రమేష్,పసుపులేటి సతీష్,పి.శ్రీనివాస్, కోన గోపి తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో : పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండు చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం లబ్ధిదారులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు విచ్చేసి మాట్లాడుతూ పెంటపాడు మండలం అల్లంపురం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు 2019లో సర్వేనెంబర్ 11/2, 12 /2 73 మందికి ఒకటిన్నర సెంట్లు పట్టాలిచ్చారని తెలిపారు. లేఔట్ చేసి ఇవ్వలేదని, గత నాలుగు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యాలయం చుట్టూ, తహసీల్దారు కార్యాలయం చుట్టూ, గ్రామంలో రాజకీయ నాయకులు చుట్టు తిరిగి తిరిగి లబ్ధిదారులు తీవ్ర అసహనంతో ఉన్నారని తెలిపారు. వెంటనే వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసీల్దార్ జివి శేషగిరిరావు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమానికి సీపీఐ నాయకులు బి. లక్ష్మీనారాయణ, కొనతల నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆకుతీగలపాడులో : జగనన్న కాలనీ గృహ నిర్మాణానికి రూ. 5 లక్షలు ఉచితంగా కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకుతీగ పాడు సచివాలయంలో జగనన్న కాలనీలకు రూ.5 లక్షల ఇవ్వాలని లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం సచివాలయంలో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి. లక్ష్మీనారాయణ, వంకా అప్పారావు, కొనతల నాగరాజు, లబ్ధిదారులు బి. నిర్మలాదేవి, బి. నాగ వెంకట సరస్వతిదేవి, సబ్బవరపు వెంకటలక్ష్మి, ఎస్ మంగతాయారు, బి. కొండ, వడ్డీ ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకుంటున్న స్థానికత నినాదం

విశాలాంధ్ర - లింగపాలెం : చింతలపూడి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో స్థానికులకే అవకాశం ఇప్పించాలనే నినాదంపై పార్టీల నాయకులు అధిష్టానాన్ని కలిసి విజ్ఞప్తి చేసే పర్వాన్ని ప్రారంభించారు. టీడీపీలో ఇప్పటికే ఈ నినాదం వినిపిస్తూ వస్తున్న నాయకులు దీనిని మరింత ఉధృతం చేశారు. నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులైన మారుమూడి థామస్, బోడా అనీష్‌కుమార్, పల్లె శ్రీను తదితరులు ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులును కలిసి స్థానికత నినాదాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వీరు తమది న్యాయమైన డిమాండు అని మర్యాదపూర్వకంగా వినిపించారు. వీరు కలిసిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు.ఇక అధికార వైసీపీలో స్థానికత నినాదాన్ని అధిష్టానానికి బలంగా వినిపించేందుకు నియోజకవర్గానికి చెందిన ఒక సీనియర్ నాయకుడు ఈ బాధ్యతను తీసుకున్నారు. నియోజకవర్గంలోని వైసీపీకి చెందిన ప్రముఖ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. అందరినీ కలుపుకుని ఏకతాటిపై తమ నినాదాన్ని వినిపించే కార్యాచరణను ఈయన రూపొందిస్తున్నారు. ఒక్కసారిగా స్థానికత నినాదం ఊపందుకోవటంతో అనేక మంది రాజకీయ నాయకులు దీనికి మద్దతు తెలుపుతున్నారు.

జగనన్న కాలనీలలో మురికినీరు నిల్వ లేకుండా చర్యలు

విశాలాంధ్ర - లింగపాలెం : జగనన్న కాలనీలలో ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉండే లబ్ధిదారులు మురికినీరు నిల్వ లేకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధానంపై సచివాలయ ఇంజనీరింగు సహాయకులను గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ పూర్ణ అవగాహన కల్పించారు. ప్రతీ ఇంటి ఆవరణలో నాలుగున్నర అడుగుల లోతు, నాలుగు అడుగుల పొడవు, వెడల్పుతో గొయ్యిని నిర్మించుకోవాలని, దీనిలో రెండు వరలు అమర్చి అధికారులు సూచించిన రాళ్ళను ఈ గొయ్యిలో వేయాలని అన్నారు. లబ్ధిదారులు వినియోగించే వృధా నీరు ఈ గొయ్యిలోకి వెళ్లే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దీనికోసం ప్రతీ లబ్ధిదారునికి గృహ నిర్మాణశాఖ రూ. 6 వేలు ఇస్తుందని అన్నారు. సచివాలయాల ఇంజనీర్లు గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వీరాంజనేయులు, మండల పరిషత్ సూపరింటెండెంట్ కామేశ్వరి పాల్గొన్నారు.

అడ్డగట్టు తొలగించి, మురుగు నీరుకు దారి చూపించండి మహాప్రభో!

విశాలాంధ్ర-ఉండి: చెరువులో అడ్డుగా వేసిన గట్టును తొలగించి తన పంట భూమి నుండి మురుగు నీరు వెళ్లడానికి దారి చూపించండి మహాప్రభో అని రైతు సాగి రాజు సాంబశివరాజు ఉండి తహసీల్దార్ రవీంద్ర కుమార్ సమక్షంలో స్పందన కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేసి వేడుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివరాజు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఉండి గ్రామం పులిగుమ్మ సమీపంలో బొండాడ మురుగు కాలువను ఆనుకుని తనకు ఎకరా 20 సెంట్లు భూమి ఉందని తన భూమిని తన పక్కనే ఉన్న రైతు బెల్లపు రమేష్ భూమిని కొంతకాలం క్రితం ఇద్దరు కలిసి చెరువుగా తవ్వుకుని సాగు చేసుకున్నామని ఈ మధ్యకాలంలో బెల్లపు రమేష్ తన భూమి తనకు కావాలంటూ అడగడం జరిగిందని దానికి నేను కూడా సముఖత వ్యక్తం చేశానని కానీ నాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నాకు మురుగుబోదు హక్కు కల్పించకుండా చెరువులో అడ్డంగా రమేష్ గట్టు వేశాడని వాపోయారు. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు సరిగా స్పందించడం లేదని రైతు రమేష్ ను అడిగిన సరిగా సమాధానం చెప్పడం లేదని మీకు చేతనైంది చేసుకోండి అనే పద్ధతిలో అతని సమాధానం ఉండటంతో సోమవారం స్పందనలో ఫిర్యాదు చేయవలసి వచ్చిందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ చెరువు వల్ల తనకు చాలా నష్టం జరిగిందని ఇకమీదట వరి పంట సాగు చేసుకుంటానని అందువల్ల నాకు మురుగుబోదే చాలా అవసరమన్నారు. తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అడ్డుకట్ట వేసిన రమేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అధికారులను కోరారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాలు కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-భీమవరం: పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తనిఖీ చేశారు. సోమవారం భీమవరంలోని సెయింట్ మేరీ హైస్కూలు, పిఎస్ఎం గర్ల్స్ హైస్కూలు, భాష్యం హైస్కూలు లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సెంటర్ లో ఎంత మంది పరీక్షకు హాజరు అవ్వాలి, ఈ అందరూ హాజరు అయ్యారా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. పరీక్షల నిర్వహణ అంతా సిసి టీవీలతో పర్యవేక్షణను జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు. కలెక్టరు వెంట డీఈవో ఆర్. వెంకటరమణ, తది తరులు పాల్గొన్నారు.

గంగిశెట్టి కుటుంబానికి జెడ్పీ చైర్మన్ పరామర్శ

విశాలాంధ్ర-వీరవాసరం: కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసిన కడలి గంగిశెట్టి నేటి యువతకు ఆదర్శమని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తెలిపారు. నౌడూరు లోని గంగిశెట్టి ఇంటికి వెళ్లిన శ్రీనివాస్ గంగిశెట్టి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుమారుడు మృత్యుంజయుడుని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగిశెట్టితో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. అభ్యుదయ భావాలకు ఆదర్శమూర్తని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గీత కార్మిక ఉద్యమంలో పాల్గొని అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి పరిష్కారం చేశారన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు కోడి అప్పారావు, దొంగ వెంకటేశ్వరావు ఉన్నారు.

ప్రతి యేటా 'పది' విద్యార్థులకు తప్పని తిప్పలు

- దూరప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు

విశాలాంధ్ర -వీరవాసరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల సమయంలో ప్రతి ఏటా తోలేరు దూసనపూడి విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. ఈ రెండు గ్రామాల పాఠశాలల విద్యార్థులు దూరంలో ఉన్న వీరవాసరం కేంద్రంలో పరీక్షలు రాయాల్సి వస్తుంది. తోలేరుకు చెందిన విద్యార్థులు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం, దూసనపూడికి చెందిన విద్యార్థులు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కేంద్రంలో పరీక్షలు రాయాల్సి వస్తుంది. ఈ మార్గాల్లో బస్సు సౌకర్యం లేకపోవడంతో సైకిల్ లేదా నడుచుకుంటూ కేంద్రానికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటివరకు విద్యర్థులంతా పగలు, రాత్రి తేడా రేకుండా పరీక్షలకు సన్నద్ధమయినా తీరా పరీక్షలు రాసే కేంద్రం దూరంగా ఏర్పాటు చేయడంతో కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవడమే పెద్ద పరీక్షగా మారింది. ఉదయం 9:30 గంటలకు పరీక్షా సమయం కాగా అరగంట ముందుగా చేరుకోవాలంటే ప్రయాణం ప్రమాదకరంగా మారుతుంది. విద్యార్థులను పరీక్షలకు పంపే తల్లిదండ్రులు పరీక్ష ఎలా రాశారన్న దానికంటే కేంద్రానికి ఎలా చేరారన్న ప్రశ్నతోనే మదన పడుతున్నారు. పరీక్షా కేంద్రాలకు వెళ్ళే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఆర్టిసి బస్ లలో ప్రయాణించే సౌకర్యం కల్పించింది. కాని ఈ రెండు గ్రామాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో అక్కడ నుండి వచ్చే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతూ పరీక్షాకేంద్రానికి చేరుకోవడమే ఒక పరీక్షగా ఉంటున్నదని, అధికారులు దీనిపై దృష్టి సారించి పరిస్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర - కొయ్యలగూడెం: సమగ్ర శిక్ష కేజీబీవీలో పనిచేస్తున్న కాంట్రాక్టు , ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద సీఆర్పీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో, విద్యా సంస్థల్లో పని చేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులకు మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి వేతనాలు పెంచి, 15 నెలలు గడుస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం చొరవ చూపడం లేదని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, రవాణా చార్జీలు పెట్రోల్ ఖర్చులతో ఉద్యోగులు అల్లాడుతున్నారని, ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడం జీవనం దుర్భరంగా మారుతుందని వేతనాలు పెంచాలని తమ డిమాండ్లను నెరవేర్చా లని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి వెంకటరమణ, తిగిరిపల్లి రాజేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

వెనిగళ్ళ బసవా నాగేశ్వరరావు తండ్రి వీరరాఘవయ్య కొత్త రావిచర్ల గ్రామం ఏలూరు జిల్లా నా పేరును గల సేల్ డీడీ రిజిష్టర్డ్, ప్రాప్టరీ డాక్యుమెంట్ నెంబరు 1195/2006 ఒరిజినల్స్ తీసుకొని ఫోటోస్టాట్ నిమిత్తం 15-03-2023న నూజీవీడు వస్తుండగా మార్గమధ్యలో పోయినవి దొరికిన వారు క్రింది నెంబరుకు ఫోన్ చేయగలరు.

వెనిగళ్ళ బసవా నాగేశ్వరరావు
కొత్త రావిచర్ల గ్రామం
సెల్ : 9912499859

14 నుంచి 30 వరకు

వామపక్షాల ప్రజాందోళన

విశాలాంధ్ర - ఏలూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై సీపీఐ, సీపీఎం ఈనెల 14 నుండి 30 వరకు చేపట్టనున్న ప్రజాందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి అరిటికట్ల రవి పిలుపునిచ్చారు. స్థానిక ఆర్.ఆర్.పేట, స్ఫూర్తిభవన్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య, అరిటికట్ల రవి మాట్లాడుతూ బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రజలలో ఎండగట్టాలన్నారు. అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని విమర్శించారు. మోడీ అధికారం చేపట్టిన తరువాత దేశంలో అధిక ధరలు, నిరుద్యోగం తాండవిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సభ్యులకు కారు చౌకగా కట్టబెట్టి ప్రయివేటీకరణకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని తూర్పారబట్టారు. జీఎస్టీతో భారాలు, మతోన్మాదం, పౌరసత్వం, ఢిల్లీలో దాడులు, మత మార్పిడిలు, మైనారిటీలపై దాడులు, దళితులపై దాడులు, మనుధర్మ శాస్త్ర ప్రయోగం వంటి అప్రజాస్వామిక విధానాలను నిరశిస్తూ, అవినీతిని యథేచ్ఛగా చేస్తూ ప్రశ్నించిన వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాఫెల్, అదానీ కుంభకోణం, వంటి వాటిపై కనీసం విచారణ సైతం చేపట్టకపోవడం చూస్తుంటే మోడీ, అమిత్ షా, భారత ప్రభుత్వాన్ని అదానీ, అంబానీల కంపెనీలాగా మార్చివేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రానికి ఏ మాత్రం తీసిపోకుండా విద్యుత్ చార్జీల పెంపు,చెత్తపన్ను, ఆస్తిపన్ను అంటూ ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్నారని విమర్శించారు. కేంద్రం రాష్ట్రానికి చేస్తున్న ద్రోహంపై పల్లెత్తు మాట కూడా అనకుండా కేంద్ర ప్రభుత్వ విధానాలకు మద్దతునిస్తున్న వైసీపీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండబెడుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఐ(ఎం)జిల్లాకార్యవర్గ సభ్యులు పళ్ళెం కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- పది పరీక్షలు రాసే విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి

- మండలంలో నూరు శాతం హాజరు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో పదవ తరగతి పరీక్షలకు నూరు శాతం విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకున్నారు. కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసే ఏర్పాట్లు చేసినప్పటికీ ధర్మాజీగూడెంలో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో ఫ్యాన్లు తిరగక పరీక్షలు రాసే విద్యార్థులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరికి గురయ్యారు. విద్యుత్ శాఖ సిబ్బంది తగు చర్యలు తీసుకోకపోవటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. పరీక్షలు జరిగేటప్పుడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండలంలో మొదటి రోజు 592 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్టు అధికారులు తెలిపారు.

ఎపిఓగా లక్ష్మీకుమారి

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండల ఉపాధి హామీ పథకం ఎపిఓగా లక్ష్మీకుమారి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎపిఓ మల్లేశ్వరరావు ఉంగుటూరు మండలానికి బదిలీపై వెళ్ళారు. లింగపాలెం మండలంలో పనిచేస్తున్న ఇద్దరు టిఎలలో ఒక టిఎ విధులకు గైర్హాజరుకావ టంతో ఈయనను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ డ్వామా పీడీ ఉత్తర్వులు ఇచ్చారు.

ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - ఏలూరు : ప్రశాంత వాతావరణంలో జిల్లాలో 10 వ తరగతి పరీక్షలు జరుగు తున్నాయని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు .స్థానిక అశోక్ నగర్ లోని కె. బి.డి. టి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొదటి రోజు జరిగిన ప్రథమ భాష తెలుగు పరీక్షకు 23227 మంది విద్యార్థులకు గాను 22853 మంది (98.39 శాతం)విద్యార్థులు హాజరు కాగా 374 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. తొలి రోజు పరీక్షలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదన్నారు. .జిల్లా విద్యాశాఖాధికారి యన్.వి.రవిసాగర్ మాట్లాడుతూ సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్ 52 పరీక్షా , కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ 01, జాయింట్ కలెక్టర్ 01,డిస్ట్రిక్ట్ లెవెల్ అబ్జర్వర్ 05 , జిల్లా విద్యాశాఖాధికారి 04, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ 02 పరీక్షా కేంద్రములు మొత్తం 65 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్టు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర -భీమవరం : నిరుపేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి గృహ నిర్మాణ శాఖ అధి కారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం నుండి జగనన్న గృహ నిర్మాణాల పై జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫెరెన్సులో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.మొదలు పెట్టిన ఇళ్లు తక్కువ ఉండటంపై జిల్లా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఔట్లలో వారం రోజుల్లోగా లెవెలింగ్ పనులు రోడ్డు పనులు త్వరితగతన పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరగాలని బిబిఎల్ నుండి బిఎల్ కు, బి ఎల్ నుండి ఆర్‌ఎల్ కు , ఆర్ ఎల్ నుండి ఆర్ సిలకు ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకు రావాలన్నారు. తహశీల్దారు, ఎండిఓ గృహనిర్మాణ శాఖ ఏఈ కలెక్టర్ వారీగా ప్రత్యేక అధికారులు సమీక్షించి పనులు ఎక్కడ మందకోడిగా సాగు తున్నాయో వాటిపై ప్రత్యేక దృష్టి సారించా లని కలెక్టరు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నరసాపురం సబ్ కలెక్టర్ ఎం. సూర్య తేజ, భీమవరం ఆర్డీవో దాసిరాజు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

పొలం దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం దిప్పకాయల పాడు గ్రామానికి చెందిన **కాకి అంచల, భర్త కాకి రవి మహేష్‌లకు** కొయ్యలగూడెం మండలం సరిపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్. **353/5లో 80 సెంట్లు** భూమి కలదు. ఈ భూమిలోని **1549/2011 - 173/2015** నెంబర్లు గల పొలం దస్తావేజులు, **16-3-2023వ** తేదీన దిప్పకాయలపాడు గ్రామం నుండి బయ్యనగూడెం యూనియన్ బ్యాంక్‌కు వెళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

కాకి రవి మహేష్
దిప్పకాయలపాడు గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ నెంబర్: 9989558455.

ఆసరా పథకం మహిళలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్రంలో వైయస్సార్ ఆసరా పథకం మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. గణపవరం మండలం పిప్పర గ్రామంలో వైయస్సార్ ఆసరా మూడో విడత డ్వాక్రా మహిళలకు 14 గ్రామాలకు సంబంధించి పిప్పర, మొయ్యేరు, డీ కే వల్లి, కోమద్రు, ముప్పర్తిపాడు,వెంకటరాజపురం ,కేశవరం ఎస్ కొండేపాడు, ఏ.గోపవరం,ముగ్గళ్ల,వీరేశ్వరపురం,చిలకంపాడు,కాశీపాడు,కోమట్లపాలెం గ్రామాలకు 559 సంఘాలకు గాను 4 కోట్ల 64 లక్షల,77 వేల,385, రూపాయలు చెక్కులను డ్వాక్రా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకర బేబీ, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు దేవరపు సోమలక్ష్మి ,ఎంపీపీ దండు వెంకటరామరాజు, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ దండు రాము, ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, ఏపీఎం సిహెచ్ రాజేష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

విశాలాంధ్ర - నిడమర్రు: గ్రామీణ ప్రాంతాల్లో దాతలు సహకారం అందిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) సోదరుడు పుప్పాల కన్నబాబు అన్నారు. సోమవారం నిడమర్రు మండలం చానమల్లి హైస్కూల్ కు అలుమోలు గంగారామ్ తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం రూ 15 వేలు విలువచేసే 40 ప్లాస్టిక్ కుర్చీలు బహుకరించారు. చానమిల్లి గ్రామానికి చెందిన బీమాల నాగేశ్వరరావు తన తండ్రి జ్ఞాపకార్థం 13 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ ను కన్నబాబు చేతుల మీదగా హై స్కూల్ ఇన్ చార్జ్ హెచ్ ఎం సంకు ఏసుబాబు కు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంద్యాల ప్రసాద్, ఉప సర్పంచ్ వెజ్జు నరసయ్య, ఎంపీటీసీ కొత్తల సింహాచలం, ఎస్ఎంసి చైర్మన్ గరికిపాటి హనుమంతు, గరికపాటి సాయిరాం, కాన్వెంట్ శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

10 పరీక్షలకు 10 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - కలిదిండి: 10 వ తరగతి పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్ హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి కే.నరేష్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలో 5 కేంద్రాలలో 10 వ తరగతి పరీక్ష నిర్వహించగా మొత్తం 893 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అన్నారు. ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 168 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 164 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. కోరుకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 248 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 247 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. భాస్కరరావుపేట జిల్లా పరిషత్ హైస్కూలులో 134 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 133 మంది పరీక్షకు హాజరయ్యారని అన్నారు. కలిదిండి జిల్లా పరిషత్ హైస్కూల్ ఏ, బి రెండు సెంటర్ లలో పరీక్షలు నిర్వహించగా ఏ సెంటర్లో 172 మందికి పరీక్షకు హాజరు కావలసి ఉండగా 168 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. బి సెంటర్లో 171 మందికి 171 మంది పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

గ్రామ సభలను విధిగా నిర్వర్తించండి

విశాలాంధ్ర -కైకలూరు : మండలంలోని 22 గ్రామపంచాయతీ లలో ఏప్రిల్ 14 నుండి జరగనున్న గ్రామసభలను చట్టం సూచించిన రీతిలో సక్రమంగా నిర్వహించి, ప్రజల సూచనతో పంచాయతీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్లు ఎల్.ఎస్.భాస్కరరావు, టి. అప్పారావు, కైకలూరు తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.మురళీకృష్ణ, ఎంపీడీవో రామలింగేశ్వరరావుకు అర్జీఇచ్చి కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి ,పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ 2023-24 సంవత్సరానికి పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై విడుదల చేసిన పుస్తకంలో గ్రామ సభలు విజయవంతం కావడానికి తీసుకోవలసిన చర్యలు స్పష్టంగా ఇవ్వటం జరిగిందని, వాటిప్రకారం గ్రామ సభలు నిర్వహించేం దకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలపై చర్చ జరప క పోవడం, సమయపాలన పాటించకపోవడం, గ్రామ సభలపై విస్తృతంగా ప్రచారం చేయకపోవడం తదితర విషయాలను వారు గుర్తించినట్లు తెలిపారు. గ్రామ సభలు చైత న్యవంతంగా జరిగిన పుడే ప్రజాస్వామ్యం అమలవు తుందని వారు పేర్కొన్నారు.

పంట నష్టం అంచనా

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, గాలులకు 225 ఎకరాలలో మొక్కజొన్న పంటకు నష్టం వచ్చిందని మండల వ్యవసాయాధికారి కె.మురళీకృష్ణ తెలిపారు. నష్టం అంచనాల వివరాలను అధికారులకు పంపినట్టు వివరించారు. ధర్మాజీగూడెంలోనే 150 ఎకరాలలో పంట దెబ్బతిన్నదని, మిగతా నష్టం మండలం అంతా వచ్చిందని తెలిపారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-ముసునూరు: మండల వ్యాప్తంగా పదిపరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.సోమవారం నిర్వహించిన మొదటి పరిక్ష తెలుగుపేపరు కు గోపవరం హైస్కూల్ పరిక్ష కేంద్రంలో 285మందికిగాను 6గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. చెక్కపల్లి హైస్కూల్లో 135 మందికిగాను 9గురు గైర్హాజరైనట్టు తెలిపారు. మూడో సెంటర్ ముసునూరు హైస్కూల్లో 187మంది హాజరు కాగా,మొత్తంగా తెలుగు పరిక్షకు 15మంది హాజరు రాలేకపోయారు.

151 నియోజకవర్గాలు అభివృద్ధి చేసే దమ్ముందా...?

విశాలాంధ్ర - ఏలూరు: 151 నియోజకవర్గాలలో రహదారులు నిర్మించే దమ్ము, నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేసే చిత్తశుద్ధి ఉందా అని జనసేన పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి చిల్లి బాలరాజు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పట్ల నిర్లక్ష్య వైఖరి అలంబిస్తున్నారని విమర్శించారు. కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం నుంచి అందించే సాయం చేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. గిరిజన ప్రాంతాలలో మంచినీరు సరఫరా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పొత్తుల మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై చూపించండి అని మంత్రులకు సవాల్ విసిరారు.

మొదటిరోజు ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-టి నరసాపురం : మండలంలో సోమవారం ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖాధికారి టి రామమూర్తి తెలిపారు. మండలంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా బొర్రంపాలెం-285, టి. నరసాపురం-170, అప్పలరాజుగూడెం-79 మొత్తం 534 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఆయన తెలిపారు. బొర్రంపాలెంలో ముగ్గురు, టి. నరసాపురం లో ఒక్కరు పరీక్షకు హాజరు కాలేదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలను విద్యాశాఖాధికారి టి రామ్మూర్తి తో పాటు ఎస్ ఐ కె సతీష్ కుమార్, తహశీల్దార్ జె వి సుబ్బారావు లు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాకు అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. సోమవారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో తొలి నార్కో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి తదితరులతో పాటు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఔషధ, విద్య, వైద్యం, ఆరోగ్యం, అటవీ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. తొలుత అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఎన్‌డీపీఎస్ చట్టం-1985 పరిధిలో జిల్లాలో నమోదు చేసిన కేసులు, గంజాయి నిర్మూలన కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణాపై నిఘా తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఉత్పత్తి, రవాణా, వినియోగం.. ఈ మూడు దశలపై సమన్వయ శాఖల అధికారులు పటిష్ట నిఘా పెట్టి జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషిచేయాలని సూచించారు. ఈ-క్రాప్ బుకింగ్ సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని.. ముఖ్యంగా సాగుచేయని భూముల్లో ఏమి పండిస్తున్నారో నిఘా పెట్టాలని సూచించారు. ప్రధానంగా సరిహద్దు మండలాలు, గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గంజాయిని సాగు దశలోనే అడ్డుకోవాలన్నారు. ఆర్‌టీసీ.. కార్గో కార్యకలాపా లను నిశితంగా పరిశీలించా లన్నారు. మత్తు పదార్థాలు రవాణా జరక్కుండా కొరియర్ సేవల సంస్థలకూ అవగాహన కల్పించాలని సూచించారు.

మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించా లని, ఎన్‌జీవోలను కూడా భాగస్వాములను చేయాలన్నారు.

గంజాయి, మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేయడంలో జిల్లా పోలీసు శాఖ బాగా పనిచేస్తోందని.. ఇందుకు ఆ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

పరవర్తన కార్యక్రమంతో మంచి ఫలితాలు: ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు

జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు మాట్లా డుతూ గంజాయి రహిత జిల్లాగా కాకినాడ జిల్లాను మార్చేందుకు పోలీసు శాఖ అమలుచేసిన పరివర్తన కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చినట్లు తెలిపారు. 2014-18లో 101 గంజాయి కేసులను నమోదు చేయగా.. 259 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 2019-23లో 176 కేసులు నమోదుచేసి, 527 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 2019 నుంచి నిఘాను పటిష్ఠం చేసిన విస్తృత స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం వల్ల అధిక కేసులు నమోదు చేయగలిగామన్నారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావుబీ డీఎస్పీలు అంబికా ప్రసాద్, కె.మురళీకృష్ణారెడ్డి, ఎస్.మురళీ మోహన్, బి.అప్పా రావు, డీఎఫ్‌వో ఐవీకే రాజు, డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్, వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్, డిప్యూటీ డీఈవో డేనియల్ రాజు, ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే ద్వారంపూడి హయాంలో నగర అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గడిచిన నాలుగేళ్ల కాలంలో నగరంలో చేసిన అభివృద్ధి శూన్యమని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుంకర పావని పేర్కొన్నారు. ఈ నాలుగేళ్లలో ఎమ్మెల్యే ద్వారంపూడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులతో ఎటువంటి అభివృద్ధి చేపట్టలేకపోయారని విమర్శించారు. సోమవారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆమె విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నవరత్నాలలో భాగంగా మినహా మరెక్కడా రాష్ట్ర ఖజానా నుండి ఎటువంటి నిధులను తీసుకురాలేకపోయారని అన్నారు. కాకినాడలో చిన్నారులకు ఎంతగానో ఉపయోగంగా ఉండే స్కేటింగ్ స్టేడియం, కాకినాడ కార్పొరేషన్ను కూల్చివేసి మొండి గోడలను అక్కడ మిగిల్చారన్నారు. స్థానిక జగన్నాథపురంలోని ఎన్టీఆర్ వారధి కుంగిపోతే ఆ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాకుండా కార్పోరేషన్ ఖజానా సొమ్మును నిధులను వినియోగించడం వల్ల కార్పొరేషన్ దివాలా తీసిందని దీనికి ఎమ్మెల్యే ద్వారంపూడి వైఖరియే కారణమని పావని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి చాపల లీలా ప్రశాంతి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ డిపాజిటర్లకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఏప్రిల్ 6వ తేది 2022న జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం డిపాజిటర్లకు మోసం చేసి పరారై ఏడాది కాలం గడుస్తున్నా దొంగలు దొరికారు తప్ప డిపాజిటర్లకు నేటికీ న్యాయం జరగలేదని ప్రభుత్వం కలగజేసుకుని బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు జయలక్ష్మి కో ఆపరేటివ్ సొసైటీ బాధిత కుటుంబాలతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జయలక్ష్మి కో ఆపరేటివ్ సొసైటీ పాలవర్గం చేతిలో మోసపోయిన బాధితులకు నేటి వరకు న్యాయం జరగలేదని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన నేటి వరకు బాధితులకు ఎటువంటి న్యాయం జరగలేదని తెలిపారు. పాలకవర్గం చేసిన నయవంచనతో బాధితులు దాచుకున్న సొమ్ము చేతుకు రావకపోవడంతో ఈ మధ్యకాలంలో జయలక్ష్మి కోఆపరేటివ్ సొసైటీ డిపాజిట్దారులు 33 మంది బెంగతో చనిపోయారని, కుటుంబ అవసరాలు కోసం దాచుకున్న సొమ్మును నేడు కుటుంబ అవసరాల నిమిత్తం వినియోగించుకోవడానికి లేకపోవడంతో డిపాజిటర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జయలక్ష్మి కోపరేట్ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి కోఆపరేటివ్ సొసైటీ డిపాజిటర్లుపాల్గొన్నారు.

అఖండ అన్న సమారాధన

విశాలాంధ్ర-ఉండి: ఉండి మండలం వెలివర్రు గ్రామ దేవత శ్రీ వీర పేరంటాలమ్మ అమ్మవారి 70 వ వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం ఉదయం నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వెలివర్రు గ్రామం నుండి మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 7000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అని ఆలయ కమిటీ చైర్మన్ మంతెన రంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రుద్రరాజు ఫణి కిషోర్ వర్మ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు కల్లేపల్లి సతీష్ రాజు, ముదునూరి వీర్రాజు, గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ముదునూరి కొండరాజు, నాయకులు రుద్రరాజు సంజీవరాజు, గొట్టుముక్కల జానకిరామరాజు, కుడిపూడి నాగరాజు, పెచ్చేటి బాబ్జి, గాదిరాజు వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో వివిధ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ బులి కృష్ణవేణి తెలిపారు. ఈ పరీక్షలను మండలంలో ప్రధానంగా ఐదు సెంటర్లలో నిర్వహించుట జరిగింది. కరప జిల్లా పరిషత్ స్కూల్ నందు ఏ బ్లాక్ నందు 209మంది బి బ్లాక్ నందు 186 మంది పరీక్షకు హాజరవుగా ఇద్దరు ఆబ్సెంట్ అయినారని ఎంఈఓ తెలిపారు. వేములవాడ జిల్లా పరిషత్ స్కూలులో52, గొరిపూడి స్కూల్ నుండి 205, మంది విద్యార్థులు, పెద్దాపురప్పాడు హైస్కూల్ నుండి 116, వేలంగి 178 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మొత్తంగా ఐదు మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. ఎక్కడ ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పోలీసుల నిఘా నీడలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం జరిగాయని ఎంఈఓ కృష్ణవేణి తెలిపారు.

అర్హుల ఇళ్ళ పట్టాలు తొలగింపు దారుణం

విశాలాంధ్ర - అనపర్తి : ప్రతి లబ్దిదారుడి అర్హత అనర్హత స్పష్టంగా తెలుసుకుని అప్పటి తహసిల్దార్ వేదవల్లి ఇళ్ళ పట్టాలు 2020లో మంజూరు చేయడం జరిగిందని అటువంటిది 16 మంది అర్హులైన లబ్దిదారులకు ఇచ్చిన ఇళ్ళ పట్టాలు ఇప్పుడు తొలగించడం దారుణమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం దుప్పలపూడిలో తొలగించిన 16 మంది లబ్దిదారుల ఇళ్ళ పట్టాలు తిరిగి ఇవ్వాలని స్పందన కార్యక్రమంలో తహసిల్దార్ కి నల్లమిల్లి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు, బిజెపి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), వాణిజ్య విభాగం అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఒంటిమి సూర్యప్రకాష్, బిజెపి నేతలు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో మూడు సెంటర్లో పదో తరగతి పరీక్షలకు 422 మంది విద్యార్థులకు గాను 406 మంది విద్యార్థులు హాజరైనట్లు 16 మంది విద్యార్థులు గైరా హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వి. ఖాదర్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు చాగల్లు జిల్లా పరిషత్ సెంటర్‌లో 182 విద్యార్థులకు గాను నలుగురు గైర్హాజరైనట్టు తెలిపారు. మార్కుండపాడు సెంటర్లో 108 మంది విద్యార్థులకు గాను 5 విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఊన గట్ల సెంటర్లో 131 విద్యార్థులకు 6 గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు చాగల్లు, మార్కొండపాడు, ఊనగట్ల సెంటర్లో ఫ్లేయింగ్ స్క్వాడ్ పర్యటించినట్లు, మార్కొండ పాడు సెంటర్లో సిటింగ్స్ స్క్వాడ్ ఉన్నట్లు, చాగల్లు కేంద్రంలో చాగల్లు ఇన్చార్జ్ తహసీల్దార్ నిరంజన్ కుమార్ పర్యటించినట్లు ఆయన తెలిపారు.

జగనన్నే గెలిపించుకుందాం

విశాలాంధ్ర - నిడదవోలు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొనివెళ్లి సంక్షేమ సారథి సీఎం జగనన్నను మళ్ళీ గెలిపించు కుందామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. నిడదవోలులోని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌లో నియోజకవర్గ సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులతో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ మ్యానిఫెస్టోని పవిత్ర గ్రంథంగా భావించి సంక్షేమ క్యాలెండర్ ప్రకారం పథకాలు అమలుచేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా వివిధ శాఖల అనుబంధాల అధ్యక్షులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, ఏఎంసీ ఛైర్మన్, జెడ్పీటీసీలు. ఎంపీపీలు, నియోజకవర్గ బూత్ కన్వీనర్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథి ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలంలో నూరుశాతం హాజరు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండలంలోని పదోతరగతి విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసారు. సోమవారం అంగర జెడ్పీ ఉన్నత పాఠశాల, కపిలేశ్వరపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అందరు విద్యార్థులు హాజరుకావడంతో నూరుశాతం హాజరు నమోదైంది. పరీక్షా కేంద్రాలను ఎంఈఓ కె తాతారావు, తహసీల్దార్ కొమరం సూర్యారావు సందర్శించి ఏర్పాట్లును పర్యవేక్షించారు. మండలంలోని కపిలేశ్వరపురం, కాలేరు, నల్లూరు, వల్లూరు, అంగర, వాకతిప్ప, టేకి, మాచర జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు టేకిలోని శ్రీప్రగతి, అంగరలోని శ్రీవిద్యానికేతన్, శ్రీరామకృష్ణ ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

పరీక్షలు రాసేవారికి చల్లని త్రాగు నీరు సరఫరా

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని పుల్లేటికుర్రు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు రాసేవారికి 6 రోజులు పాటు సురక్షిత త్రాగునీటిని అందిస్తున్నట్లు పుల్లేటికుర్రుకు చెందిన రూరల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యు సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, మాజీ సర్పంచ్ అందే వెంకట ముక్తేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వి మూర్తి, యు ప్రసన్న, యస్ సుధాకర్, బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతా వరణంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్షను మండల విద్యాశాఖ అధికారి వై. శివరామకృష్ణయ్యతో పాటు కాకినాడకు చెందిన స్క్వాడ్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సామర్లకోట పట్టణ పరిధిలో నాలుగు పరీక్ష కేంద్రాలు, మండల పరిధిలో ఐదు పరీక్ష కేంద్రాలు, వెరసి 9 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభమైనట్టు చెప్పారు. ఏడాది పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 1541 మంది, ప్రైవేట్ విద్యార్థులు 337 మంది హాజరవుతున్నట్టు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక పోలీసు బందోబస్తు పాటు 144 సెక్షన్‌ను పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేశామన్నారు.

అభ్యుదయ భీమ్ సాహిత్య కళా వేదిక అధ్యక్షుడుగా విక్రమ్

విశాలాంధ్ర - మామిడికుదురు : కళలు, సాహిత్యం ద్వారానే సమాజంలో అభ్యుదయం సాధ్యమవుతుందని ముమ్మిడివరం కళా సాహితి వ్యవస్థాపక అధ్యక్షుడు శినారా పిలుపునిచ్చారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక భవనంలో భూపతి వెంకటపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 'అభ్యుదయ భీమ్ సాహిత్య కళా వేదిక'ను ఏర్పాటు చేశారు. డాక్టర్ పాలమూరి విక్రమ్ వ్యవస్థాపక అధ్యక్షునిగా ఈ వేదిక ఏర్పడింది. ఈ సందర్భంగా జరిగిన సభలో శివారా సాహిత్య సంస్థల నిర్వహణలో సాధక బాధకాలను వివరించారు. సమావేశంలో కళావేదిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా నక్కా త్రిలోచనరావు, కార్యదర్శిగా కోటిపల్లి సంతోషకుమార్, కోశాధికారిగా కోట రామచంద్రరావు, సంయుక్త కార్యదర్శిగా పెద్దింటి శేషప్రసాద్, గౌరవ సలహాదారులుగా భూపతి వెంకటపతి, వాసంశెట్టి శంకరరావు, కార్యవర్గ సభులుగా గంజి అనంతం, కందాల వెంకటేశ్వరరావు, రొక్కాల వెంకట్రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మిషన్‌వాత్సల్య గోడప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్రప్రాయోజిక పథకం మిషన్ వాత్సల్యకు సంబంధించిన గోడపత్రికను సోమవారం జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 683మంది బాలబాలికలకు మిషన్ వాత్సల్యద్వారా 7నెలలకు స్కాలర్‌షిప్ అదచేశామన్నారు. జిల్లాలో అర్హతగల 18సంవత్సరాల్లోపు రక్షణ లేదా సంరక్షణ అవసరమైన పిల్లల కుటుంబాలకు ఆర్థిక, వైద్య, విద్య, అభివృద్ధి అవసరాలు తీర్చుటకు కేంద్రం ఈ పథకాన్ని అమలుచేస్తుందన్నారు. తల్లి వితంతువు లేదా విడాకులు తీసుకున్న లేక కుటుంబం విడిచిపెట్టిన పిల్లలు, పిల్లలు అనాధలుగా ఉండి ఇతర కుటుంబసభ్యులతో జీవించేవారు, తల్లిదండ్రులు, ప్రాణాపాయ/ప్రాణాంతక వ్యాధికి గురైనవారు ఈ పథకానికి అర్హులుగా తెలిపారు. దరఖాస్తుదారుల కుటుంబ ఆదాయం గ్రామీణప్రాంతాల్లో ఏడాదికి రూ.72వేలు, అర్బన్ ప్రాంతాల్లో ఏడాదికి రూ.96వేలకు మించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశుఅభివృద్ధిసంస్థ ఇన్‌ఛార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ కనకదుర్గాదేవి, నోడల్‌ఆఫీసర్ వి.లక్ష్మి, డీసీపీవో సీహెచ్ వెంకటరావు, బి.రామకోటి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమా ఎక్కడ? రాష్ట్రంలో కానరాని అభివృద్ధి

విశాలాంధ్ర - నిడదవోలు : సంక్షేమమా ఎక్కడ?రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కానరాదని నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావుఅన్నారు.నిడదవోలు నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషా రావు ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణం లోని స్థానిక 25వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొమ్మిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ అమలుచేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి ఆకుతోట సతీష్ కుమార్ యూనిట్ ఇంచార్జు షేక్ కరీం,కోరాడ రామదాసు, బైపే రాజేశ్వరరావు,బిక్కిన సత్యనారాయణ, కారింకి సాయిబాబా, కోలా సత్యనారాయణ, ఆలపాటి రామారావు, పాలదాసు శ్రీనివాస్, ఆనందం వెంకటేశ్వర రావు, గంగుమళ్ళ శ్రీనివాస్,దొడ్డి రామారావు,చెట్టే సాల్మన్ రాజు, గొబ్బిళ్ళ పనిరాజు, ఫాతిమాముంతాజ్ బేగం, పద్మ, రత్నకుమారి, డి త్రిమూర్తులు, గురుప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌కి ఒక అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - బిక్కవోలు : పవన్ కళ్యాణ్‌కి ఒక అవకాశం ఇవ్వండి ఇంటింటికి జనసేన సిద్ధాంతాలు కార్యక్రమంలో భాగంగా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఉలపల్లి గ్రామంలో అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాసరావు ఇంటింటికి తిరిగి రాష్ట్ర భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్‌కి ఒక అవకాశం ఇవ్వమని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రావాడనాగు, బిక్కవోలు మండల అధ్యక్షులు ఇందల వీరబాబు, అనపర్తి, రంగంపేట, పెదపూడి మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సత్తిబాబు, వీరాస్వామి, వీర మహిళలు కాశీరాణి, వెంకటలక్ష్మి, కోసూరు విజయ, యానాల కొండయ్య, చంద్రరావు, చంటి, మద్దూరు వీరబాబు, నాలుగు మండలాలు జనసైనికులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలలో 14 మంది గైర్హాజరు

విశాలాంధ్ర-ఉండి: సోమవారం ఉండి మండలంలోని 5 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో తెలుగు పరీక్షకు సంబంధించి 661 మంది విద్యార్థులకు 647 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 14 మంది గైర్హాజరైనట్లు ఉండి మండల విద్యాశాఖ అధికారి ఏ రవీంద్ర తెలిపారు.

బీసీలను ఒక తాటి మీదకు తీసుకొచ్చిన ఘనత సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘానిదే

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాలం చెల్లిన స్వప్రయోజన రాజకీయాలకు స్వస్తి పలుకుతూ సమాజ సంక్షేమ రాజకీయాలకు బాటలు వేస్తూ కాకినాడ జిల్లా వ్యాప్తంగా అందులో ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన పాత్రలో ముందుకు నడవడం చాలా శుభ పరిణామం అని యువ నాయకురాలు అనూష యాదవ్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నరేంద్ర గిరి రాములవారు గుడి ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నుకోబడ్డ గ్రామ కమిటీలలో నాయకులు అందరికీ శుభాకాంక్షలు ఆమె తెలిపారు. తదుపరి రానున్న రోజుల్లో ప్రత్తిపాడులో అన్ని రంగాలలో బీసీలు ఏ విధంగా ముందుకు వెళ్లాలి. అనే అంశం మీద తదుపరి కార్యాచరణపై చర్చించటానికి సంఘం ఆహ్వానం మేరకు అనూష యాదవ్ మాట్లాడారు. తాను రాజకీయంగాను సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాజకీయాలకు అతీతంగాను చేస్తున్న ప్రయాణం ప్రత్తిపాడు నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ఉన్నతి చైతన్యం కోసమేనని, అందులో భాగంగా రోజురోజుకు బలోపేతం అవుతున్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అవసరం అయినప్పుడు రాజకీయంగా తమలాంటి వారికి మార్గదర్శకం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరూ కలిసి ఐకమత్యంతో ఉంటే పార్టీతో పని లేకుండా గెలిచే సత్తా మనలో ఉందన్నారు. మహిళల్లో ఇటీవల రాజకీయ చైతన్యం పెరుగుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంఘం నేతలుముచ్చి అప్పలరాజు, యల్లపు బుల్లి రాజు, మదినే నూకరాజు, అవ్వ ఆదినారాయణ, తాతబ్బాయి, దేవర రమణ, కిలపర్తి శ్రీనివాస్, లంపకలోవ రాజు, ధర్మవరం శ్రీను, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.